# GOVERNMENT DEGREE COLLEGE, SHANTHINAGAR

Jogulamba Gadwal Dist., Telangana State

## Mana Uru Mana Charitra

MY VILLAGE: Shanthinagar MANDAL: Waddepally DISTRICT: Jogulamba Gadwal

STUDENT STUDY PROJECT 2022-23

SUBMITTED

TO

TELANGANA SAHITYA ACADEMY, HYDERABAD

&

COMMISSIONER OF COLLEGIATE EDUCATION, HYDERABAD

SUBMITTED BY:

| S.No | Name of the Student | Roll No: | Group |
|---|---|---|---|
| 1 | K Nikitha | 20033089468009 | B.Sc(MPCS) |
| 2 | P Sandya rani | 20033089468011 | B.Sc(MPCS) |
| 3 | N Priyanka | 20033089468010 | B.Sc(MPCS) |

SUPERVISOR :

P. Jiva Jayaraja Guru

(College Coordinator)

Principal

PRINCIPAL
GOVT. DEGREE COLLEGE,
SANTHINAGAR-509126
JOGULAMBA GADWAL (Dist.)

వప్రై-వపపలె


శాంతినగర్
Shanthi Nagar


Shanthinagar Bus Station
Bhavani Functio
Ramalayam
Andhra Bank
Madina
shanthi

# శాంతినగర్ గ్రామం

మండలం: వడ్డేపల్లి జిల్లా: జోగులాంబ గద్వాల్

## 1. భౌగోళిక నైసర్గిక స్వరూపం:-

### i. జలవనరులు:-

* శాంతినగర గ్రామంలో వాగులేవి లేవు ప్రస్తుతం కాని, పెద్దలు ఇచ్చిన సమాచారం నుండి పూర్వం ఉండేవని తెలుస్తుంది. కాలక్రమేణా అవి కనుమరుగయ్యాయి.

* R.D.S నుంచి వచ్చే కాలువలు శాంతినగరలో అనేకం ఉన్నాయి. వీటి ద్వారా అనేక అవసరాలకు నీరు లభిస్తుంది. పశువులు, పక్షులకు మరియు జీవులకు దాహార్తిని తీరుస్తుంది.

* చాలా మంది రైతులు ఈ కాలువల నుంచి వచ్చే నీటిని తమ పంట పొలాలకు వినియోగిస్తూ మంచి దిగుబడిని సాధిస్తున్నారు.

* ఈ గ్రామంలో ఏర్లు లేవని తెలుస్తుంది. కాని ఈ గ్రామానికి సమీపంలోని రాజోలి అనే గ్రామంలో ఉంది.

* పూర్వ కాలంలో ఇక్కడ చెరువు ఉండేది. కాని నివాస స్థలాల కోసం పూడ్చి వేయుడం జరిగింది.

* అప్పట్లో వీధికి ఒక బావి ఉండేది అని పెద్దవారు చెప్తున్నారు. కాని ఇప్పుడు నివాస ప్రాంతాలలో లేవు కాని, పొలాల్లో మాత్రం అక్కడక్కడ కనిపిస్తున్నాయి.


@Gollagattu

11. వనరులు:

* ఈ గ్రామంలో కొండలు ఏమి లేవు కాని, గ్రామానికి సమీపంలోని వడ్డేపల్లి అనే గ్రామానికి వెళ్లే దారిలో చిన్న గుట్ట ఉంది. ఆ గుట్టపై ఇప్పుడు ప్రభుత్వ కళాశాలలు మరియు పాఠశాలలు నిర్మించబడం జరిగింది.

* పూర్వ కాలంలో అడవులు ఉండేవి అని పెద్దల సమాచారం కాని ఇప్పుడు ఆ అడవులను చదును చేసి పంట పొలాలుగా మార్చారు.

* ఆ పొలాల్లో కూడా కొన్నింటిని అమ్మకపు స్థలాలుగా, మరియు కొన్నింటిని ఇంటి నిర్మాణం కోసం ఉపయోగించారు.

* సారవంతం లేని కొన్ని భూములను అలాగే వదిలేయడం తో అక్కడ కలుపు మొక్కలు మరియు ముళ్ల పొదలతో నిండిపోయి బంజారు భూములుగా మారిపోయాయి.

* ఇక్కడ వ్యవసాయ యోగ్యమైన భూములు చాలానే కలవు. చాలామంది రైతులు అనేక రకమైన పంటలు పండించి ఆదాయం పొందుతున్నారు.

* కొన్ని సంవత్సరాల క్రితం గ్రామం చాలా చిన్నదిగా ఉండేది. కాని పంట పొలాలను నివాస ప్రాంతాలుగా మార్చడంతో అనేక ఇక్కడికి చాలా మంది ఇక్కడికి వలసలు రావడం జరుగుతుంది.


R.D.S.
DISTRIBUTORY N:27
MILE:- 3
DISCHARGE 40.85 C/S
AYACUT
WET 2042 Ac
I.D. 2026 ,,
TOTAL 4068 ,,

* విద్యుత్ సహాయంతో ఈ బావులలోని నీటిని పంట పొలాలకు ఉపయోగిస్తున్నారు.

* ఎండకాలం వచ్చిందంటే చాలు పాఠశాలలకు సెలవులు కాబట్టి పిల్లలందరు ఈ బావులలోకి ఈత కొట్టడానికి రావడం జరుగుతుంది. గ్రామాలకు ఇది ఒక కళలా అనిపిస్తుంది.

* ఇక బోర్ బావుల విషయానికి వస్తే, వీటి వాడకం చాలా పెరిగిపోయింది. నాకు తెలిసి ప్రతీ ఇంటికి ఒక బోర్ బావి ఉంది. ఎక్కడో ఒకటికి ఉండకపోవచ్చు.

* యజమానులు వారి ఇంటిని నిర్మించుకునే సమయంలోనే ముందుగానే బోర్ వేయించుకున్న తర్వాతే నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నారు.

* పంట పొలాల్లో కూడా ప్రతి యజమానికి ఉంటుంది.

* ఇక త్రాగునీరు విషయానికొస్తే ప్రభుత్వం అందించే "మిషన్ భగీరథ" పథకం ద్వారా ఇంటింటికి కుళాయి ద్వారా త్రాగునీరు లభిస్తుంది.

* ఇక్కడ చాలానే మినరల్ వాటర్ ప్లాంట్లు కూడా ఉన్నాయి. మినరల్ వాటర్‌ను కూడా ఇంటింటికి తిరిగి విక్రయిస్తారు. కొంతమంది మాత్రం భగీరథ నీరు త్రాగుతారు.


@shanthinagarmanadi

* కాని గొల్ల గట్టు అని చిన్న గట్టు కూడా ఉండేదని తెలుస్తుంది.

* వడ్డేపల్లికి సమీపంలోని ఈ గట్టు పై శ్రీ మాధవ స్వామి వారు వెలసినట్టు తెలుస్తుంది.

* శ్రీ మాధవ స్వామి వారికి ప్రతి సంవత్సరం నందికొట్కూరు నుండి వచ్చి వారి కానుకలు మరియు ముడుపులు సమర్పిస్తారు.

* ఇక్కడ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణాష్టమి రోజును చాలా ఘనంగా నిర్వహిస్తారని తెలుస్తుంది.

* ఈ ఉత్సవాల్లో వడ్డేపల్లి మరియు శాంతి నగర్ గ్రామాలకు సంబంధించిన ప్రజలు పాల్గొనడం జరుగుతుంది.

* ఇక్కడ ఊరు లేకున్న ముందు ఇదంతా అడవి ప్రాంతం అని పెద్దల ద్వారా తెలిసింది.


* బంజరు భూములను మరియు సారవంతం లేని భూములను దాదాపుగా నివాస ప్రాంతాలుగా మార్చడం జరిగింది. ఇంకా అక్కడక్కడ మనకు బంజరు భూములు కనిపిస్తాయి.

* సారమున్న భూములు మాత్రం రైతులు వ్యవసాయంలో సస్యశ్యామలంగా పంటలు పండుతుంది.


@shanthinagarmanadi

చారిత్రక అంశాలు :-

* మొదట్లో ఇక్కడ గ్రామం ఉండేది కాదు. మొత్తం అడవులు, చెరువులతో నిండి నిర్మానుష్యంగా ఉండేది.
* వడ్డేపల్లిలోని శాంతమ్మ అనే మహిళ ఇక్కడ చిన్న టీ కొట్టును ప్రారంభించి ప్రయాణికుల దాహార్తిని తీర్చేది.
* కాలక్రమేణా ఇక్కడికి వలస దారులు రావడంతో ఇక్కడ గ్రామం ఏర్పడింది.
* ఆ తర్వాత శాంతమ్మ గారి పేరు మీదుగా శాంతినగర్ గా నామకరణం చేయడం జరిగింది.
* ఒక్కొక్కటిగా శాంతినగర్ గ్రామం అభివృద్ధి చెంది మున్సిపాలిటీగా మారింది.
* ఈ గ్రామంలో ఒక ప్రాచీన దేవాలయం కలదు. అందరు దాన్ని ఆంజనేయ స్వామి దేవాలయంగా పిలుస్తారు. ఈ దేవాలయంలో శివుడు మరియు సీతా రామ లక్ష్మణులుగా కూడా ఉన్నారు.
* వడ్డేపల్లి సమీపంలోని గట్టుపై శ్రీ మాధవ స్వామి వారు వెలిసారు.
* చారిత్రికుల ప్రకారం గద్వాల సంస్థానాన్ని పాలించినటువంటి సోమభూపాలుడు తన సంస్థానంలో ఉన్నటువంటి ఈ ప్రాంతాన్ని దానంగా ప్రజలకు ఇచ్చాడని



చరిత్రకారుల వల్ల తెలుస్తుంది.

* దీని సంబంధించిన శాసనాలు ఇక్కడేమి లేవు. కాని సమీపంలోని అలంపూర్ అనే గ్రామంలో ఉండవచ్చని తెలుస్తుంది.

* అప్పట్లో ప్రజలు ఈ అడవినంతా చదును చేసి వారి జీవనాన్ని సామాన్యంగా సాగించే వారు.

* ఏది చేసినా, ఏది తిన్న సరే కష్టపడి పొందేవారు. అప్పట్లో మోటార్ బైకులు ఉండేవి కావని, బదులుగా ఎడ్ల బండ్లు మరియు రిక్షాలు సైకిళ్లు లాంటివి ఉండేవట.


* విద్యుత్ వినియోగం కూడా చాలా తక్కువగా ఉండేది. విద్యుత్ పరికరాలేవి లేవని తెలుస్తుంది.

* గ్రామస్థులు కూడా ఒకరితో ఒకరు కలిసిమెలసి ఉండేవారు. కలిసి పనులు చేసుకునేవారు.

* స్త్రీలు మరియు పురుషులు అనేక సామాజిక వర్గాల భేదం చాలా ఉండేది. పురుషులు మాత్రమే బయటకి వెళ్ళేవారు. స్త్రీలు ఇంటి వద్దనే ఉండి తమ పనులు చేసుకొనే వారు.

* చెప్పాలంటే పురుషుల ఆధిపత్యం కొనసాగేదని చెప్పవచ్చు.





## 3. ఆర్థిక అంశాలు :-

* ఇక్కడ ఎక్కువగా వరి మరియు ప్రత్తికి ప్రాధాన్యత ఎక్కువ. ఇవే ఎక్కువగా పండిస్తారు. ఇక్కడ అన్ని రకాల పంటలు పండుతాయి.

* అప్పట్లో నేత నేసేవారు, బుట్టలు అల్లేవారు మరియు కుండలు తయారు చేసేవారు ఉండేవారట. కాని ఇప్పుడు బుట్టలు అల్లేవారు కనుమరుగైపోయారు. అక్కడక్కడ నేత నేసేవారు మరియు కుండలు తయారు చేసేవారు కనిపిస్తారు. ప్రస్తుతం వడ్రంగులు కూడా ఉన్నారు.

* విద్యుత్ సౌకర్యం లేనప్పుడు కాలువల నుండి వచ్చే నీటితో మరియు వర్షపు నీటితో మరియు బావుల నీటితో వ్యవసాయం చేసేవాళ్ళంట. కాలువల రూపంలో నీటిని మళ్ళించి పొలాలకు అందించే వాళ్ళు.

* అప్పట్లో పాడి కోసం పాలకోసం ఇంటింటికి పశువులు ఉండేవి. కాని గొర్రెలను మరియు కోళ్ళను కొన్ని కులాల వారు మాత్రమే పెంచేవారు.

* మొదట్లో పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం లేదు 1968 సం॥లో చిన్న బల్బులతో విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఇప్పుడు బాగానే ఉంది.

* అప్పుడు వీధికి స్తంభాలే లేవు. అందరు లాంతర్లతో కాలం గడిపేవారు. కాలక్రమేణ గ్రామం అభివృద్ధి చెంది అన్ని వీధులకు దీపాలు వచ్చేసాయి.


SHIVA SHIVANI HIGH SCHOOL
AI QUAD CAMERA
Shot on realme 5

* విద్యుత్ సౌకర్యం వచ్చిన తొలినాళ్ళలో కలిగిన పరిణామాలుతో పోలిస్తే ప్రస్తుత స్థితి గతులు పూర్తి భిన్నంగా ఉన్నాయి. అప్పట్లో బల్బులు, ఫ్యానులు కాని లేవు. చివరికి పల్లబల్లలు కూడా లేవు. మట్టిలో రాసేవారు. కాని ఇప్పుడు విద్యుత్ సౌకర్యాలతో ప్రొజెక్టర సహాయంతో బోధిస్తున్నారు. ప్రతి తరగతికి బల్బులు, ఫ్యానులు మరియు కంప్యూటర్లు కూడా వచ్చాయి.


* ఈ గ్రామంలో మామిడి, సపోట, జామ, అరటి, మోసంబి కివి మరియు అంజీర తోటలు కలవు.


* ఇక్కడ ప్రత్యేకంగా శుక్రవారం అనగా ప్రతి వారం సంత జరుగుతుంది. ఇందులో పండ్లు, కూరగాయలు, పశువులు, గొర్రెలు ఇంకా గృహోపకరణాలు లాంటివి తక్కువ ధరల్లో లభించడం జరుగుతుంది.

* పిల్లలు ఆనందంగా గడపడానికి చిన్న ఉద్యానవనం కూడా ఉంది. అక్కడ ఊయలలు, జారుడు బల్లలు లాంటి ఆటవస్తువులు కూడా ఉన్నాయి. అక్కడికి ఉచిత ప్రవేశం కలదు.

* ఇక్కడ అమ్మవారి ఉత్సవాలు మూడు సంవత్సరాలకు ఒకసారి ఘనంగా నిర్వహిస్తారు. అలాగే ఇక్కడ ఉన్న కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడిలో ప్రతి నవరాత్రులు చాలా ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. అమ్మవారు రోజు ఒక్కొ అవతారంతో ప్రజలకు దర్శనం ఇస్తూ ఉంటారు.

* ప్రత్యేక పర్వ దినాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉంటారు.




జనరల్ స్టోర్స్

* మనకు తెలిసినటువంటి తెలంగాణా పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి విగ్రహాన్ని తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం అనంతరం 2015వ సంవత్సరంలో ఆవిష్కరించడం జరిగింది. ఆమె ప్రతి జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నివాళులు అర్పిస్తారు. అలాగే రాజ్యాంగ కర్త అయిన డా. B.R అంబేద్కర్, సినీ నటుడు మరియు మాజీ ముఖ్య మంత్రి అయిన డా. నందమూరి తారక రామారావు గారి విగ్రహం మరియు తెలంగాణా పోరాటంలో మరణించిన అమరవీరులకు గుర్తుగా అమరవీరుల స్థూపం కూడా ఉంది.


* వివిధ వృత్తుల వారు చాలా కలిసిమెలసి ఉంటారు. ఒకరు భోజనాలకు వెళ్తే మరొకరు వ్యాపారం చూసుకోవడం ఇలా ఒకరికొకరు సహాయంగా ఉంటూ జీవనం సాగిస్తున్నారు.


## 4. సామాజిక అంశాలు :-

* అప్పట్లో కులాలు మరియు మతాల మధ్య చాలా పెద్ద పెద్ద గొడవలు జరిగేవి. రెండు మూడు వర్గాలుగా విడిపోయి మరీ తగాదాలు పడేవారు.

* కాని ఇప్పుడు అక్షరాస్యత పెరగడంతో కులాలు, మతాలు అని తేడా లేకుండా అందరు కలిసిమెలసి ఉంటున్నారు.

* కాని అక్కడక్కడ నిరక్షరాస్యుల మధ్య ఇలాంటి గొడవలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి.




May Day
@shanthinagarmanadi

## 5. సాంస్కృతిక అంశాలు :

* గ్రామానికి సంబంధించిన కొంతమంది యువకులు ఒక జట్టుగా ఏర్పడి వివిధ పాఠశాలల్లో మరియు కళాశాలల్లో విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందిస్తూ వారిలో ఎంతో ఉత్సాహాన్ని నింపుతూ వ్యాస రచన పోటీలు మరియు వివిధ రకాల పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నారు.

* గ్రామస్థులు ఎలాగైనా విద్యాపరంగా మరియు విజ్ఞాన పరంగా ముందుంటారు అలాగే ఆధ్యాత్మికంగా కూడా చాలా ఉత్సాహంగా పాల్గొంటారు. ప్రతి పర్వదినాన్ని చాలా వైభవంగా నిర్వహిస్తారు.

* గుడికి సంబంధించిన విరాళాలలో కూడా చాలా సహాయంగా ఉంటారు. అభిషేకాలు అర్చనలు నిత్యం నిర్వహిస్తూనే ఉంటారు.

* ఈ గ్రామంలో వెతికితే చాలా మంది కవులు ఉన్నారు. కాని వారెవరు అంత పేరు సంపాదించలేదు, ఖ్యాతి గాంచలేదు. వారి రచనలు ఈ ఊరికే పరిమితమయ్యాయి.

* గ్రామంలో ఉన్నటువంటి రామాలయంలో ఒక పేరు గాంచిన పండితుడు భాస్కర శర్మ గారు మరియు కన్యకాపర-మేశ్వరి దేవాలయంలోని వినయ్ కౌశల శర్మ గారు ప్రసిద్ధి చెందినవారు. వివిధ శుభకార్యాలు మరియు ఉత్సవాలు అభిషేకాలు, అర్చనలు వీరి చేతుల మీదుగానే జరుగుతాయి.

* యువత చాలా మంది చదువుకున్నప్పటికీ చాలా మంది నిరుద్యోగులుగా మిగిలిపోయారు. కొందరు ఉద్యోగాలు చేస్తున్నారు.



6. తెలంగాణా ఉద్యమం పునర్నిర్మాణం:-

* తెలంగాణా ఉద్యమ ప్రభావం ఈ గ్రామంపై చాలా ఉందనే చెప్పాలి.

* తెలంగాణా రావడంతో ప్రభుత్వ ఉద్యోగాలు వేయడంతో యువత ఉద్యోగాల్లో స్థిర పడ్డారు. పాఠశాలలు, కళాశాలలు వైద్యశాలలు అనేకం లభించాయి.

* తెలంగాణా ప్రభుత్వ పథకాలు చాలామంది పొందుతున్నారు.

* గ్రామంలోని యువత ఉద్యమంలో పాల్గొనట్టు తెలుస్తుంది. వారి గుర్తుగా అమర వీరుల స్థూపం కూడా ఉంది. ప్రతి సంవత్సరం అవిర్భావ దినం రోజు ఇక్కడికి వచ్చి నివాళులు అర్పిస్తారు.

* శాంతినగరను ముఖ్యంగా నడిగడ్డ అని పిలుస్తారు. అటు ఆంధ్ర ఇటు తెలంగాణా ఉండటంతో ఇక్కడి ప్రజలు రెండు రాష్ట్రాల మీద ఆధారపడి ఉన్నారు. ముఖ్యంగా ప్రత్యేక రాష్ట్రం రావడంతో ప్రక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌లో ఉన్న ప్రభుత్వ విద్య మరియు వైద్య సదుపాయాలను పొందలేకపోతున్నారు. ఇది చాలా పెద్ద సమస్యగా మారిపోయింది.

* ఇక్కడ ఒక బస్ స్టేషన్ కూడా ఉంది. కాని అది ఇంకా అభివృద్ధి చెందలేదు.

## 7. సంప్రదించిన వ్యక్తులు :-

1. మా తల్లిదండ్రులు.
2. కొంతమంది వయోవృద్ధులు [ కాంతమ్మ, పోచమ్మ, దేవమ్మ]
3. తెలంగాణ పోరాట యోధుల కుటుంబాలు.
4. పురోహితులు [ భాస్కర శర్మ మరియు వినయ్ కౌశల శర్మ]
5. గ్రామ సర్పంచ్ [ శ్రీనివాసులు గారు]
6. పంచాయితీ కార్యదర్శులు [ మాణిక్యం, లలితమ్మ, కరుణ సూర్య, జీలర శ్రీను, ధనలక్ష్మి]
7. బిల్ కలెక్టర్ [ సునీత, మోహన్ గౌడ్]

పై ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం సంప్రదించిన వ్యక్తులు చాలా ఓపికగా మా ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పారు. మమ్మల్ని చాలా ప్రోత్సహించారు. వారికి తెలియక పోయినా పరే వేరే వారిని అడిగి మరీ చెప్పారు. వారికి చాలా ధన్యవాదాలు.